# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 64 ప్రకాశం, బుధవారం 03- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## అర్ధవీడు మండలం పాపినేనిపల్లె లో తప్పిన ప్రమాదం



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...** అల్ఫా ప్రవైట్ స్కూల్ బస్సు అగ్నికి ఆహుతి. బస్సు డ్రైవర్ క్లినర్ మధ్య ఘర్షణ తో బస్ తగలబెట్టి క్లినర్. ప్రమాదం సమయం లో బస్ లో విద్యార్థులు ఎవరు లేకపోవటంతో ఊపిరి పీల్చుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు.....







**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...** ఆర్టీసీ బస్సుకంభం నుంచి బొమ్మలింగం వెళ్తున్న బస్సు జంగంగుంట్ల దాటిన తర్వాత కాకర్లకు చెరువు కట్ట దగ్గర వెనుక భాగంలో ఉన్న టైరు రోడ్డు చివరిలో రెండు అడుగుల మేరా భూభాగంలోకి వెళ్ళినది దారిలో పశువులు వస్తుండగా డ్రైవరు రోడ్డు చివరకు వెళ్లడంతో ఈ సంఘటన జరిగినది ప్రయాణికులు సురక్షితంగా దిగినారు సంఘటన

## ముల్ల జిందా బాషా ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....**
ముల్ల జిందా బాషా ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా
పొదిలి పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ నందు ముల్ల జిందా బాషా , కాలుకు శాస్త్ర చికిత్స చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , ముల్ల జిందా బాషా ,ని పరామర్శించడం జరిగింది...



**క్రైమ్ కౌంటర్ న్యూస్...** తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో సజ్జల రామకృష్ణారెడ్డి, ని కలిసినమార్కాపురం నియోజకవర్గం స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఉడుముల కోటిరెడ్డి . తనయుడు జగదీశ్వర రెడ్డి,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సూరిబాబు

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

## సూపరిండెంట్ డాక్టర్ ఇంద్రాణి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,**ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిమెడికల్ సూపరింటెండ్‌గా డాక్టర్ ఇంద్రాణిమంగళవారం అధికారికంగా బాధ్యతలను స్వీకరించారు. ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది, వైద్యులతో సమన్వయం పెంచి కొత్త వైద్య సేవలను తీసుకురావడానికి కృషి చేయడంతో పాటు కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తాను అని సేవా కార్యక్రమాల్లో పారదర్శకత, రోగుల సమస్యల పరిష్కారం, అత్యవసర సేవల బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆమెకు ఆసుపత్రి సిబ్బంది శుభాకాంక్షలను తెలియజేశారు.

## మూడో విడత స్వామిత్వ సర్వే ప్రారంభం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 2 జిల్లాలో మూడో విడత స్వామిత్వ సర్వే ప్రారంభమైంది. గ్రామాల్లోని ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లాలో 508 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఇప్పటివరకు రెండు విడతల స్వామిత్వ సర్వే నిర్వహించారు. తొలి విడత 54 గ్రామాలు, రెండో విడత 297 గ్రామాల్లో చేపట్టారు. అలా ఇప్పటివరకు 351 గ్రామాల్లో పూర్తి చేయడం ద్వారా రాష్ట్రంలో మన జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. మూడో విడతలో మిగిలిన 157 గ్రామాల్లో సర్వే చేసేందుకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు గ్రామాల్లో ప్రజానీకం ఉంటున్న ఇళ్లు, స్థలాలకు సంబంధించి చాలా మందికి ఎలాంటి హక్కులు లేవు. అయితే ప్రభుత్వం అన్ని గ్రామాల్లో ఉన్న ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ సర్వేను దేశవ్యాప్తంగా చేపట్టింది. అందులో భాగంగా గ్రామ కంఠాల్లో ఉన్న ఇళ్లు, దుకాణాలు, స్థలాలకు యాజమాన్య హక్కులు కల్పించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించారు. వచ్చే ఏడాది మార్చి ఆఖరు నాటికి గ్రామాల్లోని ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించి అందుకు అవసరమైన ప్రాపర్టీ కార్డులను జారీచేయనున్నారు. మూడో విడత సర్వే జరగనున్న గ్రామాల్లో కుటుంబాల వారీగా స్వామిత్వ సర్వే చేసేందుకు యజమానులకు నోటీసులు జారీచేయనున్నారు. ఆ మేరకు ఇల్లు, స్థలాలకు కొలతలు వేసి రికార్డుల్లో నమోదు చేస్తారు. ఆ కొలతల్లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరిచేయించుకునే అవకాశాన్ని యజమానులకు కల్పించారు. ఇప్పటివరకు గ్రామాల్లో ఉన్న ఆస్తులకు ఇంటి పన్నులు వంటివి చెల్లిస్తున్నా వాటిపై ఎలాంటి హక్కులు లేవు. ప్రస్తుతం జరుగుతున్న స్వామిత్వసర్వేలో ఆ ఆస్తులకు సంబంధించి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేస్తారు. అలా నమోదు చేయడం ద్వారా ఆ ఆస్తులను ఏదైనా అత్యవసరం ఉంటే బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు తీసుకునే అవకాశం ఉంటుంది. జిల్లాలో మూడో విడత సర్వేను సకాలంలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు డీపీవో వెంకటేశ్వరరావు తెలిపారు.



## మంత్రి లోకేష్ ను కలిసిన మంత్రులు, ఎంపీలు



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**శీతాకాల సమావేశాల ప్రారంభమైన సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనలో భాగంగా పార్లమెంట్ భవనంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి పలు అంశాలపై చర్చించారు.

## సిపిఎం నేత పెంచలయ్య హత్యకు నిరసనగా బంద్




**గుడ్లూరు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**సిపిఎం నేత, ప్రజా కళాకారుడు, కె పెంచలయ్య హత్యకు నిరసనగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు,నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం లో సిపిఎం ఆధ్వర్యంలో, మంగళవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో గంజాయి మాఫియా పేచ్చురిల్లిపోవడం వల్ల, యువత బలైపోతున్నారని, దీనిపై గంజాయి తాగవద్దు, గంజాయి వ్యాపారం మానండి, అని చెప్పిన సిపిఎం నేత కే పెంచలయ్యను పట్టపగలే అతి కిరాతకంగా నరికి చంపడం సరైనది కాదని ఆయన అన్నారు. దీనికి కారకులైన అరవ కామాక్షి ముఠాను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శులు, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, ఇరువురి బ్రహ్మయ్య, సిపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా సాధించిన ఎన్ డి ఎ కూటమి



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా...** మార్కాపురం జిల్లా ప్రకటించిన ముఖ్య మంత్రి శ్రీ చంద్ర బాబు నాయుడు,ఉపముఖ్య మంత్రి శ్రీ పవన్ కల్యాణ్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ లకుఅభినందనలు తెలుపుతూ ఏం ఎల్ ఎ శ్రీ అశోక్ రెడ్డి , ర్యాలీ గిద్దలూరు పట్టణము లో గాంధీ బొమ్మ సెంటర్ నుండి రా చర్ల గేట్ వరకు బారి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ లో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో ఏం ఎల్ ఎ కు గజ మాల తో స్వాగతము తెలియ చేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాధర్ వలి షఫీ,సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి,బాదుల్ల,కొప్పుల నర్సింహులు,శివ పురం రవి కుమార్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.....

